నమస్తే తెలంగాణ
యాదాద్రి భువనగిరి
I | హైదరాబాద్, శుక్రవారం 15 నవంబర్ 2024 | YADADRI BHUVANAGIRI

క్లోరల్ హైడ్రేట్ తరలిస్తున్న వ్యక్తుల అరెస్ట్

- ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమిషనర్ సంతోశ్

నల్లగొండ/నకిరేకల్, నవంబర్ 14 : క్లోరల్ హైడ్రేట్(గుల్ ఫామ్) తరలిస్తున్న ముగ్గురిని పటుకొని రిమాండ్‌కు తరలించినట్లు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమిషనర్ సంతోశ్ తెలిపారు. జిల్లా కేంద్రం లోని ఎక్సైజ్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్ల డించారు. గుడివాడకు చెందిన నరేశ్, వెంకటేశ్ పల్సర్ బైక్‌పై క్లోరల్ హైడ్రేట్ మత్తు మందు తరలిస్తుండగా నకరేకల్‌లో పట్టుకున్నట్లు తెలిపారు. దీనిని కల్లులో మత్తు కోసం కలుపుతారన్నారు. దీనిని తరలించడంలో అదే గ్రామానికి చెందని గోపికి కూడా సంబంధం ఉండడంతో అతడిపై కూడా కేసు నమోదు చేసి రిమాం డ్‌కు తరలించినట్లు చెప్పారు. సమావేశంలో ఎక్సైజ్ ఎస్ఐ మల్లేశ్, సిబ్బంది ఉన్నారు.

డీలర్లు ఇచ్చిందే విత్తనం

విత్తనాల ఎంపికలో మాయాజాలం

- కంపెనీల బెన్‌ఫిట్స్ కోసం రైతులను మోసం
- అన్నదాతలను అవగాహన పర్చడంలో వ్యవసాయ శాఖ ఫెయిల్
- రైతు వేదికలకు నిధులు ఇవ్వని కాంగ్రెస్ సర్కారు
- సమావేశాలు లేకపోవడంతో మరింత నష్టం
- దిగుబడి సమయంలో నానాపాట్లు పడుతున్న రైతాంగం
- జిల్లాలో రెండు సీజన్లుగా ఇదే పరిస్థితి

ఏ పంట సాగు ఏ సమయంలో మొదలు పెట్టాలి.. మేలైన విత్తనం ఏది వంటి విషయాలపై వ్యవసాయ అధికారులు ఎప్పటిక ప్పుడు రైతులకు అవగాహన కల్పిస్తుండాలి. ఈ నేపథ్యంలో గత బీఆ ర్ఎస్ ప్రభుత్వం ప్రతి క్లస్టర్‌కు ఒక ఏఈఓను నియమించింది. రైతు వేదికలు నిర్మించింది. కాగా, రేవంత్ సర్కార్ రైతు వేదికలకు నిధుల విడుదల చేయకపోవడంతో వాటిల్లో రైతు సమావేశాలు జరుగడం లేదు. అధికారులను సరైన సహకారం లేకపోవడం వల్ల రైతులు విత్తన డీలర్ల చేతిలో మోసపోతున్నారు.

నల్లగొండ, నవంబర్ 14 : 'ఫలానా కంపెనీ విత్తనాలు బాగా దిగుబడి వస్తు న్నాయి ఈసారి అవి సాగు చేసి చూడు.. ఈ కంపెనీ చాలా ఏండ్లుగా మర్కెట్‌లో ఉంది ఇది సాగు చేస్తే బాగా కలిసి వస్తుంది' అంటూ విత్తన కంపెనీల డీలర్లు రైతులను గందరగోళంలోకి నెట్టి సొమ్ము చేసుకుంటున్నారు. ఎలాంటి అర్హతా లేకున్నా విత్తన దుకాణాలు పెట్టిన కొందరు డీలర్లు వ్యవసాయంపై పూర్తి స్థాయి అవగాహన లేని రైతులను లక్ష్యంగా చేసుకుని అనుకున్న విత్తనా లను అంటగట్టి ఆయా కంపెనీలు ఇస్తున్న బెన్‌ఫిట్స్, అధిక కమీషన్లు తీసుకుంటు న్నారు. ఫలితంగా రైతులు కష్టపడి పండించిన పంట సరైన దిగుబడి రాకపో వడమో, నాణ్యత లేని కారణంగా మద్దతు ధర దక్కకపోవడమో జరుగుతు న్నది. జిల్లాలో గత సీజన్‌లో కొన్ని కంపె నీల సన్నాలతోపాటు హెచ్ఎమ్‌టీ వెరై టీని మిల్లర్లు కొనుగోలు చేయలేదు. కొన్నా మద్దతు ధర ఇవ్వకపోవడంతో రైతులు ఎంతో నష్టపోయారు. ఈ విష యంపై అప్పుడు మంత్రి కోమటిరెడ్డి రంగంలోకి దిగినా మిల్లర్లు ఖాతరు చేయ లేదు. అదే పరిస్థితి ఈ సీజన్‌లోనూ ఎదు రైంది. అవే వెరైటీలను డీలర్లు రైతులకు అంటగట్టడంతో జిల్లాలో దాదాపు 50వేల ఎకరాల్లో రైతులు సాగు చేశారు. ఇప్పుడు మిల్లర్లు ససేమిరా అనడంతో కలెక్టర్, ఇతర అధికారులు జోక్యం చేసు కున్నా మిల్లర్లు మాత్రం క్వింటాకు రూ.2,100 నుంచి 2,200కి మించి ధర పెట్టలేదు. దాంతో రైతులు ఆర్థికంగా నష్ట పోయారు.

బెన్‌ఫిట్స్ కోసం రైతులతో చెలగాటం..

జిల్లాలో సుమారు 600 వరకు విత్తన దుకాణాలు ఉన్నాయి. ప్రతి దుకాణ దారుడు ఫర్టిలైజర్, పెస్టిసైడ్, సీడ్ లైసెన్స్ కలిగి ఉన్నప్పటికీ వారు అనుకున్న కంపె నీల విత్తనాలను మాత్రమే విక్రయిస్తు న్నారు. ప్రధానంగా విత్తన కంపెనీలు జిల్లాలో విరివిగా విస్తరించాయి. మిర్యా లగూడలో రైతులు అధికంగా మిల్లులు ఉన్న నేపథ్యంలో సన్న ధాన్యం ఎక్కువగా సాగు చేస్తున్నారు. పైగా ఆ ధాన్యం 25, 30 శాతం తేమ ఉన్నప్ప టికీ కొనుగోలు చేస్తుండటంతో వాటివైపు ఆసక్తి చూపుతున్నారు. కాగా, విత్తన కంపె నీలు డీలర్లకు బంగారం, విదేశీ టూర్లు, మందు పార్టీలు, ఇతర బహుమతులు అందించి ఎన్ని ఎక్కువ విత్తనాలు అమ్మితే అంత లాభం ముట్టజెప్తున్నారు. అవన్నీ చూసుకుని రైతులను మరింత మంది రైతులకు తమకు ఎక్కువ లబ్ధి జరిగే కంపెనీల విత్తనాలను విక్రయిస్తు న్నారు.

ఈ సీజన్‌లో రైతులకు అవగాహన కల్పిస్తాం

ఈ సీజన్‌లో పంటల సాగు, విత్తనాల ఎంపిక విష యంలో రైతులను అవగాహన పరుస్తాం. గత సీజ న్‌లో మహేంద్ర చింట్లు, కావేరి టిల్లు వెరైటీలతో పాటు హెచ్ఎంటీలను మిల్లర్లు కొనుగోలు చేయక పోవడంతో రైతులు నష్టపోవాల్సి వచ్చింది. అదే పరి స్థితి ఈ సీజన్‌లోనూ పునరావృతం అవడంతో కలె క్టర్ ఆదేశాల మేరకు మద్దతు ధర కంటే తక్కువ ఇవ్వవద్దు మిల్లర్లకు చెప్పాం. మిల్లుల్లో తక్కువ ధర చెప్తే రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్ర యించాలి.

–శ్రవణ్ కుమార్, డీఏఓ, నల్లగొండ

గంజ్ హైస్కూల్ విద్యార్థులకు న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో బహుమతులు అందిస్తున్న అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఎన్.శ్యాంసుందర్

పట్టుదలతో చదివి ర్యాంకులు సాధించాలి

- అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఎన్.శ్యాంసుందర్

భువనగిరి అర్బన్, నవంబర్ 14 : విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివి మంచి ర్యాంకులు సాధించాలని అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఎన్.శ్యామసుందర్ అన్నారు. న్యాయ సేవ అధి కార సంస్థ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో బాలల దినో త్సవాన్ని నిర్వహించారు. పట్టణంలోని గంజ్ ఏరి యాలో గల ప్రభుత్వ బాల, బాలికల పాఠశాలలో జడ్జి హాజరై మాట్లాడుతూ విద్యార్థులు రేపటి భవి ష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని బాధ్యతతో చదువుకో వాలని సూచించారు. సమాజంపై అవగాహన పెంచుకొని అప్రమత్తంగా ఉండాలని, ఇంటర్నె ట్‌ను మంచికి ఉపయోగించుకోవాలని సూచిం చారు. బాలల హక్కులు, విద్యా హక్కు చట్టం, బాలకార్మిక నిర్మూలన, వివాదాల పరిష్కార పద్ధతి, హెల్ప్ లైన్ నంబర్లు 15100, 1098, 100ల గురించి అవగాహన కల్పించారు. బాల కార్మిక నిర్మూలన – విద్యార్థి పాత్ర అంశంపై వ్యాస రచన పోటీ నిర్వహించి విజేతలకు మెమెంటోలు బహూకరించారు. కార్యక్రమంలో బార్ అసోసియే షన్ అధ్యక్షుడు బి.హరినాథ్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎస్. జైపాల్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ జి. శంకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హనుమంతరావు

పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి

- కలెక్టర్ హనుమంతరావు

భువనగిరి కలెక్టరేట్, నవంబర్ 14 : ధరణి మాడ్యూల్స్‌లో ఉన్న పెండింగ్ దరఖాస్తుల పరి ష్కారం, భూ సంబంధిత, కోర్టు కేసులు, ఓటర్ సవరణ, ప్రజా పాలనపై దృష్టి పెట్టాలని కలెక్టర్ హనుమంతరావు అధికారులను ఆదేశించారు. కలె క్టరేట్‌లో కార్యాలయ మినీ మీటింగ్ హాల్‌లో గురు వారం జిల్లా రెవెన్యూ, డివిజనల్ అధికారులు, తాసీల్దార్‌లకు సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. ధరణి మాడ్యూల్స్‌లో దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యలను క్షేత్రస్థా యిలో పరిశీలించి క్లియర్ చేయాలన్నారు. ఇప్పటి వరకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, వాటిలో ఎన్ని పరిష్కరించారు, ఇంకా ఎన్ని పెండింగ్ ఉన్నాయో ఆరా తీశారు. ఒక్కో కేసును పరిశీలిస్తూ సూచనలు, సలహాలు ఇస్తూ త్వరితగతిన పూర్తి పూర్తిచేయాల న్నారు. కులధ్రువీకరణ, ఆదాయ ధ్రువీకరణ, మీ సేవలో దరఖాస్తులు పెండింగ్ లేకుండా చూడాల న్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్ నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాల న్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డీఓలు కృష్ణారెడ్డి, శేఖర్‌రెడ్డి, తాసీల్దార్లు, అధికారులు పాల్గొన్నారు.

మార్కెట్లో ఫేక్ సర్టిఫికెట్లు

- ల్యాబ్ అసిస్టెంట్ ఉద్యోగం కోసం కొందరి అక్రమాలు
- వెయిటేజీ మార్కుల కోసం తప్పుడు ఎక్స్‌పీరియన్స్ సర్టిఫికెట్లు
- లక్ష రూపాయల నుంచి లక్షన్నర పలికిన ధర

సూర్యాపేట, నవంబర్ 14 (నమస్తే తెలంగాణ) : లాబ్ అసిస్టెంట్ ఉద్యోగాల కోసం ఇటీవల పరీక్షలు రాయగా ఎలా గైనా ఉద్యోగం సంపాదించాలని కొంత మంది అక్రమాలకు తెరలేపారు. ఈ ఉద్యోగానికి సంబంధించి ఎక్స్‌పీరియన్స్ సర్టిఫికెట్లు ఉన్న వారికి 20 మార్కులు వెయిటేజీ కింద ఇవ్వనుండగా వాటి కోసం తప్పుడు ఎక్స్‌పీరియన్స్ సర్టిఫికెట్లు పొందినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉద్యోగం కోసం అభ్యర్థులు ఎక్స్‌పీరి యన్స్ సర్టిఫికెట్ల కోసం ప్రయత్నాలు చేస్తుండడంతో ఇదే అదునుగా బావించిన అధికారులు రూ.లక్ష నుంచి లక్షన్నర వరకు తీసుకొని తప్పుడు అనుభవం పత్రాలు ఇచ్చినట్లు గుసగుసలు వినిపిస్తు న్నాయి. దీనిపై విచారణ చేసి అర్హులైన వారికి న్యాయం చేయాలని పలువురు అభ్యర్థులు కోరుతున్నారు.

ప్రభుత్వ ఉద్యోగం వస్తే చాలు జీవితంలో స్థిరపడవచ్చని ఎంతో మంది నిరుద్యోగులు రేయింబవళ్లు కష్టపడి చదువు తుంటారు. మరికొంతమంది ఉంటారు.. ఎలాగైనా ఉద్యోగం సాధించాలని వక్రమార్గాలను అన్వేషిస్తారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ల్యాబ్ అసిస్టెంట్ పోస్టును కొట్టేసేం దుకు కొందరు అడ్డదారులు తొక్కుతు న్నారు. డీఎంఈ, వైద్య విధాన పరిషత్ నేతృత్వంలోని మెడికల్ కళాశాలలు, పీహె చ్‌సీలు, అర్బన్ హెల్త్ సెంటర్లు, ఏరియా ఆసుపత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు ల్యాబ్ టెక్నిషియన్ పోస్టులను భర్తీ చేసేం దుకు ఇటీవల నోటిఫికేషన్ విడుదలైంది. రాష్ట్రవ్యాప్తంగా 1284 పోస్టులకు పరీక్ష నిర్వహించగా ఎంఎల్‌టీ, డీఎంఎల్‌టీ, డీఎస్సీ ఎంఎల్‌టీ పూర్తి చేసిన అభ్యర్థులు 23,323 మంది హాజరయ్యారు. 80 మార్కులకు ప్రశ్నాపత్రం ఉండగా, మరో 20 మార్కులను ఎక్స్‌పీరియన్స్ ఆధా రంగా ఆరు నెలలకు రెండు మార్కుల చొప్పున ఏడాదికి నాలుగు మార్కులను కలుపనున్నారు. కాగా, మార్కుల వెయి టేజీ కోసం ఫీల్డ్‌లో అనుభవం లేనివారు కూడా ఎక్స్‌పీరియన్స్ సర్టిఫికెట్లు సంపాది స్తున్నారు.

లక్షల్లో మారిన చేతులు

ల్యాబ్ అసిస్టెంట్ పరీక్ష రాసే అభ్యర్థు లకు గతంలో ప్రైమరీ, అర్బన్, కమ్యూ నిటీ హెల్త్ సెంటర్లతోపాటు 104 వాహ నాలు, ఎన్‌హెచ్ఎంలు, డీఎంహెచ్ఓ, జనరల్ ఆసుపత్రులు, మెడికల్ కళాశా లల్లో పని చేసిన అనుభవం ఉంటే డీఎంఈ సూపరింటెండెంట్లు ధ్రువీకరణ పత్రాలు అందిస్తారు. కానీ 20 మార్కుల వెయిటేజీ కోసం అవుట్ సోర్సింగ్ ఏజె న్సీల ద్వారా విధులు నిర్వహించినట్లు కొందరు తప్పుడు ధ్రువీకరణ పత్రాలు పొందుతున్నారు. ఈ క్రమంలో సదరు ఏజెన్సీల మధ్యవర్తిత్వంతో లక్షల రూపా యలు చేతులు మారినట్లు తెలుస్తున్నది. గతంలో ఆయా సంస్థల్లో అటెండర్లు, కంప్యూటర్ ఆపరేటర్లుగా పని చేసిన వారు సైతం ల్యాబ్ అసిస్టెంట్ ఉద్యోగం కోసం వేయిటేజీ మార్కు లను పొందేందుకు తప్పుడు ధ్రువీక రణ పత్రాలు సమర్పించినట్లు సమా చారం. 2021లో కొవిడ్ సమయంలో అత్యవసర సేవల కోసం కంప్యూటర్ ఆపరేటర్లు, ల్యాబ్ అటెండర్లను అవుట్ సోర్సింగ్ ఏజెన్సీల ద్వారా తీసుకు న్నారు. వారిలో కొందరు ఆసుపత్రిలో జాబ్ చేసుకుంటూ బయట పారామెడి కల్ కళాశాలల్లో డీఎంఎల్‌టీ చేసి అక్కడ వేతనం తీసుకుంటూనే రెగ్యులర్ పరీక్షలు రాశారు. అలాంటి వారు కూడా అధికా రుల నుంచి సర్వీస్ సర్టిఫికెట్లు పొందడం గమనార్హం. అక్రమాలకు పాల్పడిన వారిని గుర్తించి చర్యలు తీసుకోకపోతే 15 నుంచి 20 ఏండ్లుగా ల్యాబ్ అసిస్టెంట్‌గా కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన విధులు నిర్వర్తిస్తున్న తమకు తీవ్ర అన్యాయం జరగుతుందని పలువురు ఆవే దన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే జరిగిన అక్రమాలను వెలుగులోకి తెచ్చేందుకు ఒక ఎన్జీఓ సంస్థ రంగంలోకి దిగి సమాచార హక్కు చట్టం ప్రకారం ఎక్స్‌పీరియన్స్ సర్టి ఫికెట్లను ఇవ్వాలని కోరినట్లు తెలిసింది.

బారులు దీరిన ధాన్యం ట్రాక్టర్లు

- భారీగా ట్రాఫిక్ జామ్

నేరేడుచర్ల, నవంబర్ 14 : ధాన్యం ట్రాక్ట ర్లకు టోకెన్ల విధానం అమలు చేయడంతో గురువారం మండలంలోని చిల్లేపల్లి వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. మిర్యాల గూడ – కోదాడ ప్రధాన రహదారిపై వాహ నాలు బారులుదీరడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మిర్యాలగూడ లోని రైస్ మిల్లులకు వెళ్లే ధాన్యం ట్రాక్టర్లకు మండలంలోని చిల్లేపల్లి చెక్‌పోస్టు వద్ద అధి కారులు టోకెన్ల విధానం అమలు చేశారు. దీంతో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ధాన్యం ట్రాక్టర్లు ప్రధాన రహదారి వెంట సుమారు కిలోమీటర్ దూరం నిలిచాయి. కొంతమంది ధాన్యం ట్రాక్టర్ డ్రైవర్లు ముందుగా వెళ్లాలని అత్యుత్సాహంతో రెండో వరుసలో రావడంతో ఎదురుగా వస్తున్న వాహనాలకు ఇబ్బందులు ఏర్పడి ప్రధాన రహదారిపైన సుమారు ఐదు వర సల మేర ట్రాఫిక్ జామ్ అయ్యింది. సుమారు గంట సేపు అలాగే వాహనాలు నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న ఎస్ఐ రవీందర్‌నాయక్ అక్కడి చేరుకొని ట్రాఫిక్ క్లీయర్ చేశారు.

సరదాగా పడవ ఎక్కిన 12మంది

- తాడు తెగి చెరువు మధ్యలోకి వెళ్లిన పడవ
- కాపాడిన స్థానికులు

పడవలో ఉన్న వారిని ఒడ్డుకు చేర్చిన కుటుంబ సభ్యులు

బీబీనగర్, నవంబర్ 14 : చెరువు ఒడ్డున కట్టి ఉంచిన పడవను ఓ కుటుంబానికి చెందిన 12మంది సరదాగా ఎక్కి కూర్చోగా.. తాడు తెగి చెరువు మధ్యలోకి వెళ్లింది. స్థానికులు గమ నించి కాపాడిన సంఘ టన ఆలస్యంగా వెలుగు లోకి వచ్చింది. వివరా లిలా ఉన్నాయి.. హైదరాబాద్‌లో ఉంటున్న ఓ కుటుంబానికి చెందిన 12మంది ఈ నెల 9న బీబీ నగర్‌లోని తన బంధువుల ఇంటికి వచ్చారు. 10న ఉదయం కుటుంబ సభ్యులందరూ కలిసి బీబీన గర్ మండల కేంద్రంలోని పెద్ద చెరువు వద్దకు చూడడానికి వెళ్లారు. అక్కడ చెరువు ఒడ్డున ఓ చెట్టుకు కట్టి ఉంచిన పడవను ఎక్కారు. ఆ పడ వలో ఆడుకుంటుండగా చెట్టుకు కట్టిన తాడు తెగి పోయి గాలి తీవ్రతకు చెరువు మధ్యలోకి వెళ్లింది. దాంతో అందులో ఉన్నవారు భయాందోళనకు గురై కుటుంబ సభ్యులకు సమాచారం అందిం చారు. వారు వెంటనే అక్కడకు చేరుకుని స్థానికుల సహకారంతో పడవను ఒడ్డుకు చేర్చారు. దీంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

గ్రూప్-3 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ, నవంబర్ 14 : ఈ నెల 17, 18 తేదీల్లో నిర్వహించనున్న గ్రూప్–3 పరీ క్షలను పకడ్బందీగా నిర్వహించాలని చీఫ్ సూపరింటెండెంట్లు క్రియాశీలక పాత్ర పోషించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశిం చారు. పరీక్ష నిర్వహణపై గురువారం ఉద యాదిత్య భవన్‌లో చీఫ్ సూపరింటెండెం ట్లకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. పరీక్షకు రెండ్రోజుల ముందే చేయాల్సిన పనులపై చెక్ లిస్ట్ రూపొందించుకొని షెడ్యూల్ ప్రకారం ఎప్పుడు ఏం చేయాలో వాటిని తప్పకుండా పాటిం చాలన్నారు. నిర్వహ ణలో ఎలాంటి పొర పాట్లకూ తావివ్వ ద్దని, ప్రధానంగా ఓఎంఆర్ షీట్లు, కాన్ఫిడె న్షియల్ మెటీరియల్ నిర్వహణపై ఇన్విజిలే టర్లకు ముందే అవగాహన కల్పించాలని సూచించారు.

అన్ని విషయాల పట్ల జాగ్రత్తగా ఉండా లని, పరీక్ష కేంద్రం వద్ద తప్పనిసరిగా తని ఖీలు చేపట్టాలని ఆదేశించారు. సమావే శంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, డీఆర్ఓ అమరేందర్, డీఐఓ దస్రు నాయక్, గ్రూప్–3 పరీక్షల రీజనల్ కో ఆర్డినేటర్ డాక్టర్ ఉపేంద్ర, నాగరాజు, వాసుదేవ్, ప్రసన్న కుమార్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

అబద్ధాలు చెప్పడంలో సీఎం రేవంత్ నంబర్ 1

- డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

ఆత్మకూరు(ఎం), నవంబర్ 14 : ఇచ్చిన హామీ లను నేరవేర్చకుండా అబద్ధాలు చెప్పడంలో సీఎం రేవంత్‌రెడ్డి నంబర్ 1గా నిలిచారని డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి విమర్శించారు. మండల కేంద్రంలో గురువారం విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు ప్రజలకు కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేయకుండా ఝూటా మాటలు చెబుతూ ప్రజలను మోసం చేస్తున్నదన్నారు. ఆరు గ్యారెంటీల్లో ఏ ఒక్కటి కూడా ఇప్పటి వరకు సంపూర్ణంగా అమలు చేయలేదని మండి పడ్డారు. రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో చేయలేదని, రైతు భోరోసా, బీమా ఊసే లేదని దుయ్యబట్టారు. కల్యాణలక్ష్మి పథకం ద్వారా మహిళలకు తులం బంగారం, మహిళలకు రూ.2500, యువతులకు స్కూటీలు ఇస్తానని మభ్యపెట్టి ఓట్లు వేయించు కున్న రేవంత్.. ఇప్పుడు మొహం చాటేసి మహిళ లను కూడా మోసం చేశారన్నారు. కొనుగోలు కేంద్రాలను ముందస్తుగా ఏర్పాటు చేయకపోవ డంతో రైతులు ధాన్యాన్ని 75శాతం దళారులకు విక్రయించి నష్టపోయారని మండి పడ్డారు. గ్రామాల్లో బెల్టుషాపులు విచ్చలవిడిగా పెరిగా యని, మద్యం అమ్మకాలను పెంచాలని ఎక్సైజ్ శాఖ అధికారుల మీద ఒత్తిడి పెంచడం సిగ్గుచేట న్నారు. ప్రభుత్వం ఏర్పడి 10 నెలలు గడుస్తున్నా హామీలు నేరవేర్చకుండా ప్రజాపాలన పేరుతో కాలం వెళ్లదీస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న రోజుల్లో ప్రజలు తిరుగబడడం ఖాయమన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు కొరె భిక్షపతి, మండల సెక్రటరీ జనరల్ మామిడి శ్రీని వాస్‌రెడ్డి, నాయకులు గరిదాస్ లింగయ్య, తిరుమ ల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, దశరథ, శ్రీశైలం, ఉపేందర్, సత్యనారాయణ పాల్గొన్నారు.

మరిగిన నూనె.. కుళ్లిన మాంసం

- సూర్యాపేటలో హోటళ్లు, బేకరీలపై ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడులు
- హానికర ఆహార పదార్థాలు ధ్వంసం, నోటీసులు జారీ

సూర్యాపేటలోని ఓ హోటల్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న ఫుడ్ సేఫ్టీ అధికారులు

సూర్యాపేటటౌన్, నవంబర్ 14 : రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆర్‌వీ.కర్ణన్ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ టీం హెడ్, జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి.జ్యోతిర్మయి ఆధ్వర్యంలో ఫుడ్ ఇన్‌స్పెక్టర్ రోహి త్‌రెడ్డి, పి.స్వాతి, శీర్షిక బృందం పట్ట ణంలోని పలు రెస్టారెంట్లు, బేకరీలు, స్వీట్స్ తయారీ కేంద్రాలపై గురు వారం ఆకస్మిక దాడులు జరిపారు. ఎల్ఎస్ బేకరీ, కావేరీ గ్రాండ్ హోటల్, తనూస్ లోగిలి హోటల్, డాల్ఫిన్ బేకరీల్లో తనిఖీలు జరిపారు. వంట గదులు అపరిశుభ్రంగా ఉండడం, ఫ్రిజ్‌లో ఉష్ణోగ్రత పాటిం చకపోవడం, రూ.52వేల విలువైన కుళ్లిన మాంసం, చేప ఉత్పత్తులు, హానికర రంగులు కలిపిన చికెన్, చేపలు, తందూరి, గుడ్లు, నిల్వ ఉంచిన గోధుమ పిండిని గుర్తించి ధ్వంసం చేశారు. హోటళ్ల యాజమా న్యంపై ఫుడ్ సేఫ్టీ టీం హెడ్ జ్యోతి ర్మయి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ నోటీసులు జారీ చేశారు. పలు బేక రీల్లో నిల్వ ఉంచిన కేక్, బ్రెడ్ ప్యాకె ట్లను స్వాధీనం చేసుకున్నారు. బేకరీ యజమానులు ఎఫ్ఎస్ఎస్ యాక్ట్ ఉల్లంగించినందుకు నోటీసులు ఇచ్చి, శాంపిళ్లను సేకరించారు. ఈ సంద ర్భంగా జ్యోతిర్మయి మాట్లాడుతూ మరగబెట్టిన నూనెను పదే పదే వాడ డంతో క్యాన్సర్ వస్తుందని, ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. ఆహారంలో నాణ్యతా ప్రమా ణాలు పాటించకపోతే క్రిమినల్ కేసులు నమోదు చేసి హోటళ్లు, బేకరీ లను సీజ్ చేస్తామని ఆగ్రహం వ్యక్తం చేశారు.

హైదరాబాద్‌లో కవి అందెశ్రీ, ఆచార్య అలేఖ్య చేతుల మీదుగా ప్రశంసాపత్రం, జ్ఞాపిక అందకుంటున్న విద్యార్థిని అశ్రిత

కథా రచనలో తాటికల్ విద్యార్థిని స్టేట్ ఫస్ట్

నకిరేకల్, నవంబర్ 14 : బాలల దినోత్సవం సందర్భంగా తెలంగాణ సాహిత్య అకాడమీ నిర్వ హించిన రాష్ట్రస్థాయి కథారచన పోటీల్లో మండలం లోని తాటికల్ జడ్పీహెచ్ఎస్‌కు చెందిన 9వ తర గతి విద్యార్థిని ఆకిటి ఆశ్రిత ప్రథమ బహుమతి సాధించిందని హెచ్ఎం, ఏంఈఓ మేక నాగయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అశ్రిత రచించిన 'నేను డాక్టర్ నవుతా' అనే కథ రాష్ట్రస్థా యిలో ప్రతిభ కనబర్చి ప్రథమ స్థానం పొందినట్లు పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని తెలుగు విశ్వవిద్యా లయంలో జరిగిన బాలల దినోత్సవ కార్యక్ర మంలో తెలంగాణ సంగీత నాటక అకాడమి అధ్య క్షుడు ఆచార్య అలేఖ్య పుంజాల, తెలంగాణ రాష్ట్ర గీతం రచించిన లోక కవి అందెశ్రీ చేతుల మీదుగా 3 వేల నగదు, ప్రశంసా పత్రం జ్ఞపిక అందుకు న్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం బహుమతి పొందిన ఆశ్రిత, గైడ్ టీచర్ సాగర్ల సత్త య్యను ఎంఈఓ అభినందించారు. ఉపాధ్యా యులు ప్రజ్ఞాపురం వెంకన్న, పండుగ తిరుమ లయ్య, మోసంగి హరీశ్ చంద్ర, మార్తరాములు, నర్రా వెంకట్‌రెడ్డి, లొట్టపల్లి కోటయ్య, నూకల జానయ్య, పద్మ పాల్గొన్నారు.

మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి ఫొటో మార్ఫింగ్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

- ఎస్పీకి బీఆర్ఎస్ నాయకుల ఫిర్యాదు

ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్‌కు ఫిర్యాదు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సూర్యాపేట టౌన్, నవం బర్ 14 : మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంట కండ్ల జగదీశ్‌రెడ్డి ఫోటో మార్ఫింగ్ చేసి ఎక్స్‌లో పోస్ట్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ సన్ ప్రీత్ సింగ్‌కు బీఆర్ఎస్ నాయకులు ఫిర్యాదు చేశారు. గురువారం ఎస్పీని కలిసి వినతి పత్రం అందజే శారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీపీ నెమ్మాది భిక్షం, మాజీ జడ్పీటీసీ జీడి భిక్షం, బీఆర్ ఎస్ సూర్యాపేట పట్టణాధ్యక్షుడు సవరాల సత్యనా రాయణ, ఆత్మకూర్.ఎస్ మండలాధ్యక్షుడు తూడి నర్సింహారావు, నాయకులు ఉప్పల ఆనంద్, ముది రెడ్డి అనిల్‌రెడ్డి, అమరవాది శ్రవణ్ ఉన్నారు.